

2 లో..

31 వ వార్డు శ్రీనగర్ కాలనీలో ఘనంగా అన్నదానం

జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 03 సెప్టెంబర్ 2025 పేజీలు : 14







## స్థానిక ఎన్నికల కోసం ఆశావాహుల ఎదురు చూపులు....

నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు....

పార్టీ ఆదేశిస్తే ఎగిరిశెట్టి అనిత జడ్పీటీసీగా పోటీ....?

అన్ని స్థానాలకు పోటీ చేయనున్న బీజేపీ పార్టీ



2 లో..

స్థానిక ఎన్నికల కోసం ఆశావాహుల ఎదురుచూపులు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు.

చింతపల్లి సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి)

## రైతులకు మెరుగైన సేవలు



### రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ టౌన్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలో 54. 03 కోట్ల రూపాయలతో రాజీవ్ నగర్ రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు,5.10 కోట్ల రూపాయలతో నిర్మించే నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ డివిజన్ 4 సమీకృత కార్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

వార్త 7లో

## జై బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

భువనగిరి సెప్టెంబర్ 2

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలని లోని గణనాధుని వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరిగింది. అనంతరం తాడూరి సాయి జన్మదినం సందర్భంగా అన్నదాన, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మం లో తాడూరి సాయి,కుమార్ నక్కల రాములు,కడారి కృష్ణ యాదిరెడ్డి ,వంశీమహేష్ దేవా పృద్వి,చరణ్ అక్షయ్ బాను తదితరులు పాల్గొన్నారు.



## శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి ..కె శివరాం రెడ్డి నల్గొండ



వార్త 11లో

## గిరిజన గురుకుల పాఠశాలలో అధ్యాపకుల కొరత..

చదువుకు దూరం అవుతున్నగిరిజన బిడ్డలు

విద్యార్థుల సమస్యలు పట్టించుకోని గిరిజన గురుకులం సొసైటీ...

సమస్యలకు నిలయంగా మారిన తుంగతుర్తి గిరిజన గురుకుల పాఠశాల

ఇక్కడ చదవలేమంటూ ఇంటి బాట పడుతున్న విద్యార్థులు

పాఠశాలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్..

2 లో..



# స్థానిక ఎన్నికల కోసం ఆశావాహుల ఎదురుచూపులు....

**నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు....**

**పార్టీ ఆదేసిస్తే ఎగిరిశెట్టి అనిత జడ్పీటీసీగా పోటీ....?**

**అన్ని స్థానాలకు పోటీ చేయనున్న బీజేపీ పార్టీ**

**చింతపల్లి సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి)**

స్థానిక ఎన్నికల కోసం ఆశావాహుల ఎదురుచూపులు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు ప్రకారం.ఇప్పటికే ఓటర్ల తుది జాబితాను సిద్ధం చేసి ఈనెల 10వ తేదీన ముద్రించాలని జిల్లా ఎన్నికల అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొరింది. ఇప్పటికే గ్రామాలలో ఓటర్ల సవరణలో స్థానిక అధికారుల నుండి వివిధ పార్టీల నాయకులు ఓటర్ల జాబితాను సేకరిస్తున్నట్టు తెలుస్తుంది. ఈనెల 10వ తేదీన తర్వాత ఎన్నికల కోడ్ పడే అవకాశం ఉన్నట్లు సమాచారం.... ఇక నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఏగ్రామాల్లో చూసిన ఎన్నికల సందడి మొదలై.ఇక ఆశావాహులు ఓటర్లను ఆకట్టుకునే పనులు పడ్డారు.గ్రామాల్లో ఇఇప్పటికే యువతను ఆకట్టుకునేందుకు నాయకులు వినాయక విగ్రహ దాతలుగా మరి అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారు.ఇలా ఎవరి ప్రయత్నం వాళ్ళు చేస్తు ఎవరి పనిలో వాళ్ళు నిమగ్నమయ్యారు .ఇక చింతపల్లి మండలానికి వస్తే ఇక్కడ ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్, పార్టీలు స్థానిక ఎన్నికల్లో మండలంలో ఉన్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచుల ఇలా అన్ని స్థానాలకు పోటీచేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమలో ఉన్నట్లు ప్రచారం.ఇక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీల లూసు పోల్స్ పట్టుకొని ప్రజల్లోకి వెళ్తారన్నసమాచారం...... ఇక బీజేపీ పార్టీకి వస్తే గత స్థానిక ఎన్నికల్లో చింతపల్లి మండలంలోని కుర్మపల్లి లో సర్పంచి స్థానాన్ని గెలుపొందగా పోలేపల్లి రాంనగర్ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీలో సర్పంచిగా గెలుపొంది బీజేపీ




పార్టీలో చేరడంతో ఇక రెండు సర్పంచ్ స్థానాలు ఒకటి ఎంపీటీసీ స్థానం బీజేపీ ఖాతాలో ఉన్నాయి. ఇక మునుముందు జరగభోయే స్థానిక ఎన్నకల్లో మాత్రం అన్ని స్థానాలకు పోటీచేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.... ఇక కుర్మపల్లి ఎంపీటీసీ స్థానం నుండి గెలుపొందిన ఎగిరిశెట్టి అనిత జడ్పీటీసీ స్థానానికి పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే మండలంలోని బీజేపీలో మహిళా నాయకురాలుగా అంచలంచలుగా ఎదుగుతూ పార్టీ కార్యమాల్లో చురుక్కుగా పాల్గొంటున్నారు. అయితే బీజేపీ పార్టీ అధిష్టానం ఆదేసిస్తే రిజర్వేషన్ జనరల్ వచ్చిన బీసీ వచ్చిన జడ్పీటీసీ గా పోటీ చేయనున్నట్లు మండలంలోని ప్రచారం జరుగుతుంది. అయితే జడ్పీటీసీగా పోటీ చేయడానికి ఎగిరిశెట్టి అనిత తో మాటు మరో ఇద్దరు ఆశవాహులు ఉన్నట్లు సమాచారం. ఇక జరభోయే స్థానిక ఎన్నికలు మాత్రం రసవత్తరంగా జరగనున్నట్లు తెలుస్తుంది.

# 31 వ వార్డు శ్రీనగర్ కాలనీలో ఘనంగా అన్నదానం

## ప్రముఖులకు సన్మానం



**నల్గొండ సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి)**

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక 15వ వార్డు శ్రీనగర్ కాలనీలో బండ్ల శ్రీనివాస్ రెడ్డి కుమారుడు బండ్ల భాను ప్రకాష్ రెడ్డి యూఎస్ఏ, జన్మదిన సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు మహా అన్నదాన ప్రసాద వితరణ గావించారు, అన్నదానానికి కాలనీలోని ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే, టూ టౌన్ ఎస్సై సైదులు 15వ వార్డ్ కౌన్సిలర్ , ఖయ్యూం బెగ్, మరొక కౌన్సిలర్ బుర్రిచైతన్య, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మధుసూదన్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేయగా వారిని బండ్ల శ్రీనివాస్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు, బండ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రకాష్ రెడ్డి సురేష్ కుమార్ రెడ్డి మౌనిక రెడ్డిల ఆర్థిక సహకారంతో అన్నదానం నిర్వహించగా కార్యక్రమంలో బండ్ల పార్వతమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరాజు, మిర్యాల స్వామి ,ఉమ్మారెడ్డి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గురుకుల పాఠశాలలో అధ్యాపకుల కొరత..





**చదువుకు దూరం అవుతున్న గిరిజన బిడ్డలు**

**విద్యార్థుల సమస్యలు పట్టించుకోని గిరిజన గురుకులం సొసైటీ...**

**సమస్యలకు నిలయంగా మారిన తుంగతుర్తి గిరిజన గురుకుల పాఠశాల**

**ఇక్కడ చదవలేమంటూ ఇంటి బాట పడుతున్న విద్యార్థులు**

**పాఠశాలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్..**

**తుంగతుర్తి, సెప్టెంబర్ 2,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలకు నిలయంగా మారింది. పాఠశాల కళాశాలలో సుమారు 600కు పైగా విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారు. దీంతో వారికోసం 72 మరుగుదొడ్లను నిర్మించి వినియోగంలోకి తెచ్చారు. అట్టి మరుగు దొడ్లు మరమ్మతులకు నోచుకోక ఈ విద్యా సంవత్సరం నుండి పనిచేయడం లేదు. కేవలం 4 మరుగుదొడ్లు మాత్రమే పనిచేస్తుండడంతో ఉదయం పూట విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం. పాఠశాల ప్రారంభం నుండే మరుగుదొడ్లను మరమ్మతులు చేయవలసిన అధికారులు




నిర్లక్ష్యం వహిస్తుండడంతో పరిస్థితి దారుణంగా మారింది. మరోవైపు ఇటీవల కురిసిన వర్షాలకు మరుగుదొడ్ల లో నీరు నిండిపోయి బయటికి నీరు వచ్చే పరిస్థితి లేదు. దీంతో మరుగుదొడ్లు నిండిపోయి కంపు కొడుతున్నాయి. మరుగు దొడ్ల పై నిర్మించిన వాటర్ ట్యాంకులు సైతం పనిచేయడం లేదు. డ్రైనేజీ మరుగుదొడ్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో విద్యార్థులు ఇక్కడ చదువ లేమని అంటూ టీసీ లు తీసుకొని ఇంటి బాట పడుతున్నారు. విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు 70 మంది విద్యార్థులపైగా ఇంటి బాట పట్టినట్లు సమాచారం. ఇదిలా ఉండగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు బోధించేందుకు టీచర్ల కొరత ఉంది. పాఠశాల కళాశాలకు వచ్చే ఉపాధ్యాయులు సైతం పాఠశాల ప్రేయర్ కు రావడంలేదని విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. గత రెండు నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో ఉపాధ్యాయులు ప్రార్ధన సమయానికి హాజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసి సొసైటీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇంత జరుగుతున్న ఉపాధ్యాయులలో మార్పు రావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలలో మరుగుదొడ్లకు మరమ్మతులు చేసి వినియోగంలోకి వచ్చేలా కృషి చేయాలని బాలికల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### పాఠశాల/కళాశాలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్... తహసిల్దార్.. దయానంద్.

పాఠశాలలో మరుగుదొడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న విషయాన్ని తెలుసుకున్న స్పెషల్ ఆఫీసర్ స్థానిక తహసిల్దార్ దయానందం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్ల వ్యవస్థను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 72 మరుగుదొడ్ల లో కేవలం నాలుగు మాత్రమే పనిచేయడం ఏంటని ఆయన ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు. విద్యా సంవత్సర ప్రారంభంలోనే మరుగుదొడ్ల కు మరమ్మతులు ఎందుకు చేయలేదని విద్యార్థులు అవస్థలు పడుతుంటే ఏం చేస్తున్నారని,ఎందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం లేదని ప్రశ్నించారు. మరుగుదొడ్లు సరిగా లేకనే విద్యార్థులు ఇంటి బాట పడుతున్నారు అని అన్నారు. అనంతరం విద్యార్థులకు వడ్డించిన భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిశుభ్రత పాటించాలన్నారు. పాఠశాల సమయానికి ఉపాధ్యాయులు హాజరు కావడంలేదని విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా తరచుగా పాఠశాల ప్రేయర్ కు హాజరు కాని ఉపాధ్యాయులను పిలిపించి కారణాలు అడిగి ఇప్పటినుండి సక్రమంగా పాఠశాల సమయానికి హాజరుకావాలని హెచ్చరించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలన్నీ ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేయనున్నట్లు తెలిపారు. ఈయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం



**చండూరు సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి)**

చండూరు మండలం గొల్లగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బురకల నరసింహ కుటుంబాన్ని పరామర్శించి పార్టీకి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ పార్టీలో ఆయన లేని లోటు తీర్చలేమని మాజీ సర్పంచ్ సాపిడి రాములు అన్నారు.వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేస్తూ ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం,బంగారుగడ్డ మాజీ ఎంపిటిసి పల్ల వెంకన్న,ఇరిగి రాజు,గొల్లగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇటిక శ్రవణ్ మాజీ వార్డ్ మెంబర్ నరాముల వెంకన్న, మాజీ వార్డ్ మేంబర్ బొడ్డు వెంకన్న, మాజీ వార్డ్ మెంబర్ శివరాత్రి హనుమంతు రామస్వామి,మారగోని యాలాద్రి,సత్యం,నారగోని కృష్ణయ్య, అశోక్,మహేష్,రవి శ్రీను సోషల్ మీడియా ఇన్చార్జ్ నరేందర్ యాదవ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలలో మానసిక సామర్థ్యాలను గుర్తించాలి

## - సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం.

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి)**

పిల్లలలో మానసిక సంకల్ప సామర్థ్యాలను గుర్తించి వారిని సానుకూలంగా ప్రేరేపిస్తే వారిలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పదునెక్కుతాయని, చదువులో అభ్యసన వైకల్యాలు రాకుండా ఉండాలంటే పిల్లల మనసుని మెప్పించే విధంగా వినోదంతో పాటు విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ మైండ్ పవర్ స్పెషలిస్ట్, సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జెవిఎస్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున విద్యార్థులకు మనోవైజ్ఞానిక మానసిక వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రధాన శిక్షకులుగా పాల్గొన్న సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ కరీం మాట్లాడుతూ విద్యార్థులలో చదువు పట్ల ఏర్పడుతున్న ఆటంకాలను అధిగమించాలంటే వారికి మనోనిర్మాలత అవసరమని, పిల్లలకు కేవలం చదువు చదువు అంటూ మానసికంగా వేధించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలను అంతర్జాలం, స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని కోరుతూ చదువు పట్ల ఆశావహంగా ఆలోచించే విధంగా వినోదంతో కూడిన అంశాలతో చదువుపై శ్రద్ధను పెంచే మైండ్ అప్ డేట్ టెక్నిక్స్ ను ప్రయోగాత్మకంగా ప్రాక్టీస్ చేసి చూపించారు.




పిల్లలకు శారీరక శ్రమను కలిగించే ఆటలను నేర్పించాలని, పిల్లలకు చదువు పట్ల ఆసక్తి పెరగాలంటే వారికి వినోదంతో కూడిన అంశాలతో అంతర్గతంగా దాగివున్న తెలివితేటలను బహిర్గత పరుస్తేనే వారు సృజనాత్మకత శక్తితో చదువులో రాణిస్తారని డాక్టర్ కరీం తెలిపారు. అలాగే విద్యార్థులలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మెమోరీ కాంటెస్ట్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. పిల్లలు బాల్యం నుంచి వారి మనసులో ఉత్తమ ఆలోచనలను ప్రభావితం చేసే విషయాలను అలవర్చుకునేలా ప్రోత్సహించాలని అందుకు తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటు లో ఉన్న హెల్ప్ లైన్ లోగోను ఆవిష్కరించారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రుల కోసం ఈ హెల్ప్ లైన్ ప్రతి రోజు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటుందని విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలకు 040-35717915, 9440488571 పై సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, జిబ్లాక్ పల్లి చైతన్య గ్రామర్ స్కూల్, జూలూరు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ ని సిద్ధం చేసిన అధికారులు



**చండూరు సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండడంతో అధికారులు నూతన ఓటర్ లిస్ట్ తయారు చేయడం జరిగింది.నల్గొండ జిల్లా చండూరు మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. యాదగిరి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఫైనల్ ఓటర్ లిస్ట్ పబ్లికేషన్ చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమమున సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ - జడ్చర్ల రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## సబ్ కలెక్టర్ తో కలిసి పనుల పరిశీలన

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02,( ప్రజాజ్యోతి ) :**

జడ్చర్ల-కోదాడ హైవె విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి( బి ఎల్ అర్ ) అన్నారు. మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి రోడ్డు విస్తరణ కోసం చేసిన గుర్తు(మార్క్)లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు భవన యజమానులను నష్టపరిహారం సొమ్ము అందిందా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నష్ట పరిహారం సొమ్ము దక్కిన యజమానులు తమ నిర్మాణాలు తొలగించి విస్తరణకు సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనము కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు, వాటర్ పౌంటైన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ కలెక్టర్



నారాయణ్ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బి నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 33 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో 6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ ఐ ఠాకూర్ రామక్రిష్ణ, సర్వేయర్ ఖదిర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘం అధ్యక్షులుగా బత్తుల గోవిందరాజు ఎన్నిక

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)**



పైలాన్ కాలనీలోని దొడ్డి కొమరయ్య కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కమిటీఅధ్యక్షులు బత్తుల గోవిందరాజు ప్రధాన కార్యదర్శి దాసరి హనుమంతు కోశాధికారి వెంకటేశ్వర్లు ఈ కమిటీ కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అని అధ్యక్షులు గోవిందు రాజు తెలిపారు ఈ కమిటీ కార్మిక సంక్షేమం కోసం రెండు సంవత్సరాలు పని చేస్తుంది తెలిపారు.ఈ సందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తామని తనకు అధ్యక్షునిగా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి కూడా కృతజ్ఞతలు తెలిపారు తమ కమిటీ కార్మికుల పక్షాన ఉండి కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన వైయస్సార్ - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02,(ప్రజాజ్యోతి):**

జనరంజకమైన పరిపాలనతో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఘనత దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ది అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బంగారుగడ్డ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలతో నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన రాజశేఖర్ రెడ్డి పరిపాలన విధానం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సిద్ధాంతాలు భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, రవి నాయక్, 25వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# గణేష్ నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం





**మునగాల సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి):-**

గణేష్ నవరాత్రుల సందర్భంగా మునగాల మండల కేంద్రంలో పలు గణేష్ మండపాల వద్ద కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీటీసీ సభ్యులు ఉప్పుల రజిత-జానకి రెడ్డిమరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకాయల నాగరాజు ప్రారంభించారు. అదేవిధంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వాసవి భవనంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆర్యవైశ్య పెద్దలు ప్రారంభించారు. సేవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద ఉత్తం యువసేన వ్యవస్థాపకులు తోగాటి వేలాద్రి-హైమావతి దంపతులు ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని తోగాటి వేలాద్రితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం సైదులు ప్రారంభించారు. అదేవిధంగా టీచర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ఏర్పాటు చేసిన అన్నదానాన్ని కమిటీ సభ్యులు ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమాలలో ఆయా కమిటీల సభ్యులు ,ఆర్యవైశ్య పెద్దలు ,గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేబీస్ వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహన





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02,( ప్రజాజ్యోతి ):**

వీధి కుక్కల నియంత్రణ, రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించడంలో భాగంగా మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల హైస్కూల్లో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ జి వి రమేష్,ఏడి వెంకటరెడ్డి, శంకర్రావు లు వీధి కుక్కలు దాడికిప్రయత్నించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, రేబిస్ వ్యాక్సినేషన్ మీద అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తు కుక్కకాటు గురైతే వెంటనే ప్రభుత్వ వైద్యశాలల్లో రేబీస్ నిరోధక టీకాలు చేయించుకొని వ్యాధి నుంచి రక్షణ పొందాలన్నారు. అన్ని పెంపుడు కుక్కలకు రెబేస్ వ్యాధి నిరోధక టీకాలు పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని వెంటనే జిల్లాలోని అన్ని కుక్కలకు టీకాలు వేయించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో మిర్యాలగూడలో కుక్కల కుటుంబ నియంత్రణ కేంద్రం ( ఏ బి సి) ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారికి వీధి కుక్కలను దత్తత ఇవ్వటం జరుగుతుందన్నారు. వీధి కుక్కలను నియంత్రించేందుకు ప్రజలు చెత్తను విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో వేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, వెంకటరమణ,శ్వేత,రవి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణను ఖండిస్తూ ఆలేరులో బీఆర్ఎస్ ధర్నా

ఆలేరు, సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆలేరు మండల, పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సందర్భంగా మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ%ౄ% "కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అసత్య ఆరోపణలు చేస్తూ సీబీఐకి అప్పగించడం కాంగ్రెస్ ప్రభుత్వ దురుద్దేశం అని,కేసీఆర్ కడిగిన ముత్యం లాంటివాడని,రైతులకు కనీసం యూరియా ఇవ్వలేని దుర్మార్గ పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. రెండు పిల్లర్లు కృంగినా రిపేర్ చేయకుండా సమస్యలు సృష్టిస్తున్నారని,ఇచ్చిన 420 హామీలను అమలు చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని,పరిపాలన చేతకాక కేసీఆర్ పై నిందలు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి" అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ వస్పురి శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి రామ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి, ఎస్.రెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ ఆర్టీఏ అధికారి పంతం కృష్ణ, మాజీ కౌన్సిలర్ బేతి రాములు, జింకల రామకృష్ణ యాదవ్, జూకంటి ఉప్పలయ్య, దయ్యాల సంపత్, కూతటి అంజన్ కుమార్, సముద్రాల కుమార్, సుధీర్, వడ్ల శోభన్ బాబు, జల్లి నరసింహులు, జింకల భరత్ యాదవ్, కొండ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ లిస్ట్ ని సిద్ధం చేసిన అధికారులు

**నిడమనూరు, సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):**



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్ , తుది ఓటర్ జాబితా మండలం, గ్రామ పంచాయతీలల్లో మంగళవారం ప్రకటించినట్లు నిడమనూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి భువనగిరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిడమనూరు మండలంలో 29పంచాయతీలకు గాను 256 వార్డులు,256 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. వారిలో పురుషులు 17,516, మహిళలు 18577 మంది ఓటర్లు ,ఇతరులు ఒక్క ఓటరుఓటరు కలిపి మొత్తం36,094 మంది ఓటర్లు ఉన్నారు.అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఫైనల్ ఓటర్ లిస్ట్ పబ్లికేషన్ చేయడం జరిగింది.

# సిపిఎం ప్రజా పోరుబాటకి స్పందించిన అధికారులు.



**నడిగూడెం, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి:**

సిపిఎం ప్రజాపోరుబాట సర్వేలో భాగంగా నడిగూడెం మండలం కరీవిరాల గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, ఎస్కే మస్తాన్, కేశగాని భద్రయ్య, సర్వే బృందా%శీ% గోపాలమిత్రాన్ని సందర్శించి కంప చెట్లు, చెత్తతో నిండి ఉన్న ప్రదేశం చూసి మూగజీవాల్ని కాపాడాల్సిన గోపాలమిత్ర మూగబోయింది అనే వార్తని చూసిన అధికారులు వెంటనే స్పందించి కంప చెట్లను తొలగించిన గ్రామ కార్యదర్శి అన్వర్ కి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు ధన్యవాదాలు తెలిపారు....

# ఉపాధి హామీ పథకాలను గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలి

అనంతగిరి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):

అనంతగిరి మండల ఫరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పశువుల కొట్టాలు నిర్మించుకున్న లబ్దిదారులకు మంజూరైన చెక్కులను గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య మంగళవారం పంపిణీ చేశారు ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు పశువుల కొట్టాలు, మేకలు మరియు గొర్రెలకు కూడా షెడ్లు వేసుకునే అవకాశం ఉన్నందున మరియు నాడెపు కంపోస్టు పిట్ మరియు అజోలా వంటి వాటిని ఈ పథకంలో గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నందిగామ శ్రీనివాస్, మాజీ 6వ వార్డు సభ్యురాలు కొల్లు స్వప్న,మేట్ల సంఘం నాయకులు కొల్లు సుబ్బారావు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు



# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట రూరల్,సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట మండలం బాలెంల సమీపంలోని అరవిందాక్ష ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జువాలజీ -1, కంప్యూటర్ సైన్స్ - 1, కామర్స్ - 2 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 6 లోగా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55శాతం మార్కులు, నెట్ లేదా సెట్, కనీసం మూడు సంవత్సరాల బోధన అనుభవం ఉండాలని తెలిపారు.ఈ నెల 8న సోమ వారం ఉదయం 10 గంటల నుండి డెమోలు నిర్వహిం చనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్స్ 939831 6 225, 7555010681లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనంను జరుపుకోవాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):**

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనంను జరుపుకోవాలని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.జిల్లా కేంద్రంలోని 45వ వార్డు గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం లంబోదరుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు.మూడు వేల మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు,పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్,పిశిక వీరయ్య,ముప్పారపు విద్యా సాగర్,చెన్ను సుధాకర్ రెడ్డి,కోసల శ్రీనివాస్ నాయుడు, నూక రవి,రమేష్ రెడ్డి,తల్లాడ రామచంద్రయ్య, తల్లాడ శేషగిరి, వెంకన్న, తల్లాడ ప్రసన్న కుమార్, కుక్కడపు భిక్షం, కుక్కడపు కృష్ణ, కొప్పు సందీప్,వెంకన్న, ఉపేందర్, శంకర్, సాయి, వేణు, శివ, శ్రీకాంత్, కార్తీక్, ఉప్పి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకర్థంగా విఘ్నేశ్వరుని కాడ అన్నదానం

**మోతె సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి):**

శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా మంగళవారం రాఘవపురం ఎక్స్ రోడ్ వద్ద ఆధ్యాత్మిక వాతావరణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కారింగుల కోటయ్య గౌడ్ నర్సమ్మ గారి జ్ఞాపకార్థంగా, వారి కుమారుడు కారింగుల



శ్రీనివాస్ గౌడ్ %-% శాంతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.సుమారు 500 మంది భక్తులు ప్రశాంత వాతావరణంలో అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు .నేటికి తల్లిదండ్రులను స్మరించుకుంటు ఈ కార్యక్రమం చేయడం పట్ల పలువురు ప్రశంసించారు.. ఈ కార్యక్రమంలో తాటికొండ సోమిరెడ్డి, నిమ్మల ఎల్లారెడ్డి, బత్తిని జానయ్య, బయ్య వీరయ్య, శరత్, వెంకటరమణ చారి, నాగమల్లయ్య, కొల లింగయ్య, కారింగుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### ఆసుపత్రిలో అల్పాహార వితరణ పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్




**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02,(ప్రజాజ్యోతి):**

ప్రముఖ సినీ హీరో, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అభిమాన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఏరియా ఆసుపత్రిలో ఆల్ లైన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో రోగులకు, బంధువులకు అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. అభిమాన హీరో పుట్టినరోజు సందర్భంగా పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమం చేపట్టడం నాయకులను అభినందించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, లైయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బి ఎం నాయుడు,కూటాల రాంబాబు, ఎనగండ్ల లింగయ్య, సింగూ రాంబాబు, అభిమాన సంఘం నాయకులు గని, విక్కీ, వేణు, శివ, సందీప్, దుర్గ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న



**సూర్యాపేట టౌన్,సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి)**

:సూర్యాపేట పట్టణంలోని కుమ్మరి బజార్ లో కేబి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, నాయకులు టైసన్ శ్రీను, సలిగంటి శ్రీనివాస్, కల్లూరి మురళీకృష్ణ మాట్లాడుతూ అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గత 17 ఏళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. గణపతి నవరాత్రోత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బైరోజు మహేష్, పిరాజ్ స్వామి, అనంతల కార్తిక్ మద్యబోయిన వెంకటేష్, ఖమ్మంపాటి శ్రీనివాస్, గుణగంటి సాయి, సయ్యద్, బైరోజు సురేష్, సగ్గల లక్ష్మణ్, సతీష్, పుల్లి రాజు, ప్రజాపతి విష్ణు, గుంజ శివ, రెడ్డిపల్లి శివ, ఖమ్మంపాటి మధు, రెడ్డిపల్లి లక్ష్మయ్య, శ్రీనివాస్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపురం ఎక్స్ రోడ్డులో వినాయకుడికి ప్రత్యేక పూజలు

మోతె రాఘవపురం ఎక్స్ రోడ్డు వద్ద వినాయకుడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ బత్తిని వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహాగణపతిని దర్శించుకుని, ఆశీర్వాదాలు పొందారు. వినాయక చవితి సందర్భంగా భక్తి భావనలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.



# గ్రామపంచాయతీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలి



**అనంతగిరి, సెప్టెంబర్ 2 ప్రజాజ్యోతి :**

అనంతగిరి మండలం ఎంపీడీవో గుగులోతు హరి సింగ్ కి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ పంగు రాధాకృష్ణ వినతిపత్రం అందించారు అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు పరిష్కారం చేయాలని ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో 51 జీవోను సవరించాలని ఒకటో తారీఖునే గ్రీన్ ఛానల్ ద్వారా ఇస్తానన్న కార్మికుల జీతాలు చెల్లించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని కార్మికులందరికీ ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని కార్మికులకు సంవత్సరానికి రెండు జతలు బట్టలు, సబ్బులు, గ్లౌజులు,కొబ్బరి నూనె,చెప్పులు, టవల్స్ బ్లౌజులు వెంటనే ఇవ్వాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి గారి ప్రకటించాలని వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుండు సురేష్, మండల అధ్యక్షులు దేగ హనుమంతు, ఉపేందర్,"పాల్గొన్నారు

## రైతు బాంధవుడు.. పేదల దేవుడు దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 2,(ప్రజా జ్యోతి):**

రైతు బాంధవుడు.. పేదల పెన్నిధి దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తుంగతుర్తి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నాల సృజన్ అన్నారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బైరు చిరంజీవి తో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### -మండల వ్యాప్త సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ(ఎం)డిమాండ్




నార్కట్ పల్లి, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి )::మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న స్థానిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రోజున తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ వెంకటేశ్వరరావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, సీనియర్ నాయకులు చెరుకు పెద్దులు మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున గ్రామాలలో రోడ్లు మొత్తం బురదమయంగా మారింది ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మురికి కాలువలు పూర్తి చేయాలి, నార్కట్ పల్లి నుండి మాండ్రకి వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా మారింది వెంటనే ఆ రోడ్డును పూర్తి చేయాలి, ఔరవాని, బి వెల్లంల లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలి, ఇండ్లుని లేని పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలి, ఇందిరమ్మ ఇండ్లు పార్టీలకు అతీతంగా పంపిణీ చేయాలి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు ఇస్తున్నారు అరులైన పేదలకు పెన్షన్లు అందించాలి నార్కట్ పల్లి పట్టణంలో రోడ్లు పూర్తి చేయాలి, ఎల్లారెడ్డిగూడెం లో అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ ను వెంటనే పూర్తి చేయాలి. మండలంలో ఉన్న అన్ని లింకు రోడ్లను తొందరగా పూర్తి చేయాలి, రైతులకు సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మహిళకు రూ. 2500 ఆర్థిక సహాయం హామీని వెంటనే అమలు చేయాలని గుర్తు చేశారు. మండల వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య,దండు రవి, కల్లూరి కంట్ల మహేశ్వర్,కట్ట రామచంద్రం, బుల్లెద్దు సైదులు,సోమనబోయిన సైదులు, అర్థం శ్రీనివాస్, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**నాంపల్లి,సెప్టెంబర్,02(ప్రజాజ్యోతి):**

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల సహాయ కార్యదర్శి నాంపల్లి నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం నాంపల్లి మండల ప్రత్యేక అధికారి ఝాన్సీ కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. పోరాడితేనే వేతనాలు వచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. అధికారంలోకి వస్తే సమస్యలన్నీ తీరుస్తామని చెప్పిన వారు నేడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు సెలవు ఇవ్వకుండా అధిక పని గంటలతో పనులు చేయిస్తున్నారని, సెలవుల పేరుతో వేతనాలు అడ్డగోలుగా కోత విధిస్తున్నారని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు గాదెపాక మరియమ్మ, మండల నాయకులు జిమ్మిలాల్, ఎల్లయ్య, సులోచన, ఈరమ్మ, రాములమ్మ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# పూజల్లో పాల్గొన్న జిల్లా జడ్జి

ప్రజలందరూ బాగుండాలి



**నల్గొండ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని న్యూ తిరుమల నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉట్కూరు యాదగిరి రెడ్డి, చిలుముల బాల్ రెడ్డి, బండారి యాదగిరి, నామి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వద్దే దేవేందర్ రెడ్డి, పెసర నవీన్ రెడ్డి, అలుగుబెల్లి మధుసూదన్ రెడ్డి, వీరయ్య, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడ్డ మహోన్నత వ్యక్తి డాక్టర్ వైయస్సార్.



**నడిగూడెం, సెప్టెంబర్ 2,ప్రజా జ్యోతి:**

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డిలు అన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ లో కాపర్ వైర్ దొంగతనం చేసిన వ్యక్తుల అరెస్ట్

### -రైతులకు నష్టం జరిగేలా చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు-డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

**మునగాల సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి):-**

మునగాల గ్రామ పరిధిలోని నాగార్జునసాగర్ కెనాల్ పై లిఫ్టుల కోసం అమర్చిన విద్యుత్ ట్రాన్స్ఫమర్ ల నుండి కాపర్ వైర్ దొంగతనం చేయడం జరిగిందని కొద్ది రోజుల క్రితం సంబంధిత అధికారులు, రైతులు మునగాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై మునగాల స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. రైతులకు నష్టం జరగకుండా ఉండాలి నిందితులను అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు నిరంతరం ఎన్ఎస్పీ కెనాల్ పై పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడం జరిగినది. కేసు దర్యాప్తులో ఉండగా సోమవారం ఉదయం నమ్మదగిన సమాచారంపై బరాఖతగూడెం వద్ద నాగార్జునసాగర్ కెనాల్ పై అనుమానాస్పదంగా వ్యక్తులు ఉన్నారని సమాచారం రాగా మునగాల ఎస్సై తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి అక్కడ అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగినది. వీరిని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు పట్టణానికి చెందిన పాలకుర్తి వెంకటరామయ్య (26) , గుంటకళ్ళ కాజేశ్వరరావు (27), బోయపాటి అశోక్ కుమార్ (27 ), దేవరకొండ ఇషాంక్ (29), పరారీలో ఉన్న వ్యక్తి బలిగా శ్రీకాంత్ (28) గా గుర్తించడం జరిగినది. వీరిని విచారించగా మునగాల, నడిగూడెం మండలాల పరిధిలో ఎన్ఎస్పీ కెనాల్ పై ట్రాన్స్ఫార్మర్లలో కాపర్ వైర్ దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడం జరిగినది. వీరి నుండి 2 లక్షల 50 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు వెంకటరామయ్య గతంలో కాపర్ వైర్ దొంగతనాలు చేసిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. దొంగతనం చేసిన కాపర్ వైర్ ను ఒంగోలు, నెల్లూరు, తిరుపతి ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులకు ఫ్యాక్టరీ ఏజెంట్లకు కిలో రూ. 400 చొప్పున అమ్ముతున్నట్లు గుర్తించడం జరిగినది. అరెస్ట్ చేయబడిన నిందితులు అందరూ స్నేహితులు. అంతా చెడు తిరుగుళ్ళు, దుర్వ్యసనాలు కు బానిస అయినారు, వీరందరికీ నేర చరిత్ర ఉన్నది. వీరంతా సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశ్యంతో పాలపర్తి వెంకట్రామయ్య కి గతం లో కాపర్ వైర్ లు దొంగతనం చేసి అమ్ముకునే చరిత్ర ఉన్న నేపథ్యంలో వీరంతా కలసి ఒంగోల్ సిటి నందు సెల్ఫ్ డ్రైవ్ పేరుతో గుర్తు తెలియని కార్ లను కిరాయికి తీసుకుని వచ్చి ఇక్కడ దొంగతనాలకు పాల్పడ్డారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల నుండి అర్ధరాత్రి వేళ ట్రాన్స్ఫార్మర్ టాప్ పైకి లేపి దానిలో గల కాపర్ వైర్ ను దొంగతనం చేసి ఒంగోల్, నెల్లూర్ మరియు తిరుపతి ఏరియాల యొక్క ఫ్యాక్టరీ లకు సంభందించిన గుర్తు తెలియని ఏజెంట్ కు కిలో ఒక్కింటికి రూ. 400/- చొప్పున అమ్ముకుంటూ వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తూ రైతుల లిఫ్ట్ లు డ్యామేజీ చేయటంతో పాటు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆస్తులకు నష్టం కలిగించారు.




# వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి

**మునుగోడు, సెప్టెంబర్, 02, (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల నాయకులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి అనంతరం వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరవలేనిరైతు సంక్షేమానికి మార్గదర్శిగా ఆరోగ్యశ్రీ జలయజ్ఞం ఒంటి పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ వైయస్ రాజ శేఖర్ రెడ్డి అని చెప్పుకొచ్చారుఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ మిర్యాల పట్టణ అధ్యక్షులుఆరెళ్ల సైదులు,వెంకన్న .,జాల వెంకన్న. ,పాలకూరి యాదయ్య.,పాల్వాయి జితేందర్ రెడ్డి,.కుంభం చెన్న రెడ్డి.,పందుల భాస్కర్., అప్పారావ్. రామ్ రెడ్డి.,బొల్లం మహేష్. ,మదగోని రుషి గౌడ్.మహేష్.సాయి.చారి. నిఖిల్ తదితరులు పాల్గొన్నారు



# యూరియా కొరత లేకుండా చూడాలి - విష జ్వరాల ను అరికట్టాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02,( ప్రజాజ్యోతి ):**

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలోనే డీఏవో శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన వాడవడన ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు అధ్యయన యాత్రలు చేశామని తెలిపారు. సర్వే బృందానికి ప్రజలు అనేక సమస్యలనుతీసుకొచ్చారని చెప్పారు. ప్రధానంగా గ్రామాలలో పారిశుధ్యం లోపించి విష జ్వరాలు ప్రబులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు డ్రైనేజీ వీధిదీపాలు లేక ప్రజల అల్లాడిపోతు న్నారన్నారు. మౌలిక వసతులు కల్పించి ప్రజల సమస్యలను పరిష్కరిం చాలన్నారు. రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచి కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను తీర్చాలని కోరారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అరులైన వారందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన



హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, గాదె పద్మ, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, పిల్లుట్ల సైదులు, మణుల అరుణ, ఊర్మిళ, గోవర్ధనమ్మ, చౌగాని వెంకన్న, రామచంద్ర, లక్ష్మీనారాయణ, నగేష్, సైదమ్మ, నాగేశ్వర రావు, రవి నాయక్, ఆశీర్వాదం, కృష్ణయ్య, కరీం, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతి

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**

జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. మంగళవారం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్నఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ధన మూర్తి, కాంపాటి శ్రీను, పిడతల శ్రీను,గంధం యాదగిరి, కట్టే బోయిన శ్రీను, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, గుండెల సూర్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, నెమ్మది దేవమణి, సైదా నాయక్, వీరారెడ్డి, బాగ్దాద్, భాజాన్, అలీ భాయ్, జనార్ధన్, ఖాజా గౌడ్, గంధం పాండు, సైదిబాబు, ఖలీల్, మునీర్, దావల్,ముస్తఫా, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు

## రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో 54. 03 కోట్ల రూపాయలతో రాజీవ్ నగర్ రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు,5.10 కోట్ల రూపాయలతో నిర్మించే నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ డివిజన్ 4 సమీకృత కార్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి శంకుస్థాపన చేశారు.కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో 2.29 లక్షల ఎకరాలకు సాగునీరును పర్యవేక్షించే అధికారుల కు కార్యాలయం నాలుగు అంతస్తులతో పన్నెండు వేల చదరపు అడుగుల్లో నిర్మించడం జరుగుతుందని, వచ్చే జూన్ నాటికి. నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు .గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాంతినగర్ లో ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించడం జరిగిందని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో పంప్ హౌస్, పైపులు, భవనం శిథిలావస్థకు చేరాయని, అదే విధంగా గత ఆగస్టు 31, సెప్టెంబర్ 2 న పాలేరు వాగు నుండి వచ్చిన భారీ వరదలకు పూర్తిగా మునిగిపోయి సామాగ్రి పనిచేయకుండా పోయిందని, అందువల్ల భవిష్యత్తులో భారీ వరదలు వచ్చిన తట్టుకునేలా రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను 54. 03 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, దీని ద్వారా అనంతగిరి మండలంలో గొండ్రియాల గ్రామంలో 609 ఎకరాలు, కొత్తగూడెంలో 190 ఎకరాలు, బొజ్జగూడంతండాలో 496 ఎకరాలు,శాంతినగర్ లో 585 ఎకరాలు, లకారంలో 231 ఎకరాలు, తిరువన్నారంలో 803 ఎకరాలు మొగలాయి కోటలో 306 ఎకరాలు మొత్తం అనంతగిరి మండలంలో (3219 ఎకరాలు )అలాగే కోదాడ మండలంలోని



(1781 ఎకరాలు ) చిమ్మిర్యాల గ్రామంలో 750 ఎకరాలు,తమ్మరబండపాలెం 550 ఎకరాలు, నల్లబండగూడెం లో 481 ఎకరాలు , మొత్తం దీని ద్వారా 2138 రైతు కుటుంబాలకి చెందిన 5000 ఎకరాలకు సాగు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు.కోదాడ నియోజకవర్గంలో మోతే మండలంలో సాగునీరు అందించేందుకు త్వరలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించి 45000 ఎకరాలకు సాగునీరు అందిస్తామని దానికి ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ అధికారి సి.ఈ రమేష్ బాబు ని ఆదేశించారు. తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండి ఖరీఫ్, రబీ ఏ సీజన్ అయినా నేటి వరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా కళకళలాడటం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.జిల్లా ఎస్పీ కే నరసింహ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రామారావు,ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అధికారులు,సిబ్బంది,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మునుగోడులో ఘనంగా గణపయ్యకు పూజలు



**మునుగోడు ,సెప్టెంబర్ 02,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు.మునుగోడు మండల కేంద్రంలో 1 వార్డులో వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ చారి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.. పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,గోలి మారయ్య,పెరుమాళ్ళ యాదగిరి,పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,గాలి జీవన్,బసనగర రాము,ముచ్చపోతుల పవన్,,చింతపల్లి వంశీ,విఘ్నేశ్వర కమిటీ సభ్యులు , కాలని వాసులు పాల్గొన్నారు..

# ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**

ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం కోదాడ పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయం నందు విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేనేజర్ రమేష్ రెడ్డి పాల్గొని చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఎల్ఐసి 69 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి యం సంజీవయ్య, ఏబీఎమ్ రాము, ఏ ఏ ఓ అమర్ సింగ్, రమేష్, కంజుల మోహన్ రెడ్డి, మల్లేష్ విజయ్ శంకర్, కన్నయ్య, సువర్ణ రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి గుండెల్లో నిలిచిన వైఎస్ఆర్

నాంపల్లి, సెప్టెంబర్, 02 (ప్రజా జ్యోతి):మండలంలోని పక్కిర్పురం గ్రామంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైఎస్ ఆర్సీపీ రాష్ట్ర నాయకులు ముదిగొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి గుండెల్లో నిలిచిన మహానేత వైయస్సార్ అని అన్నారు. పీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ,



జలయజ్ఞంతో సంక్షేమ పథకాలను అందించిన మహాగొప్ప నేత వైఎస్ రాజశేఖరరెడ్డి నీ ఎప్పటికీ పేద ప్రజల గుండెలో చిరస్మనీయ నాయకుడనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ అభిమానులు నాయకులు కొత్తగోల్ల లాలయ్య, వెంకయ్య, కల్లాల యాదగిరి రెడ్డి, సుంకిరెడ్డి, జలంధర్ రెడ్డి, ముదిగొండ వెంకటయ్య ఉగ్గపల్లి సత్యనారి,అంజయ్య, తిరుపతయ్యా, ఈదయ్య, , పాల్గొన్నారు.

# కంప్యూటర్ గది తలుపులు మూసి పనులు

- జనన మరణ కుల ఆదాయ ధృవీకరణ పత్రాలకు వసూల్ చేస్తున్నట్లు ఆరోపణలు
- ముడుపులు ముడితేనే పని లేదంటే నెలలు గడవాల్సిందే.
- రేషన్ కార్డుల జారీ చేయటంలో అలసత్వం
- సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న దరఖాస్తు దారుడు



నాగారం సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి.

ఎన్నో ఏండ్లుగా నూతన రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం చేపట్టిన ఉచిత రేషన్ కార్డుల పంపిణీ చేపట్టి పేద ప్రజల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా నిరంతర రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగిస్తుండగా సూర్యాపేట జిల్లా నాగారం మండలం తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు ఈ పథకాన్ని నీరుగారుస్తున్నారు. నూతన రేషన్ కార్డు కొరకై దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు తమకు నూతన రేషన్ కార్డు మంజూరు కాలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంజూరు కానీ రేషన్ కార్డు దరఖాస్తు దారులు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లగా ఎన్ని సార్లు వెళ్ళిన రేషన్ కార్డు ప్రక్రియ చేపట్టే అధికారిని తలుపులు ఎప్పుడూ వేసే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రోజున నాగారం గ్రామానికి చెందిన రేషన్ కార్డు దరఖాస్తు దారుడు తహసిల్దార్ కార్యాలయానికి 12.45 నిమిషాలకు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లగా మూసి ఉన్న తలుపులు దర్శనమిచ్చాయని బాధితుడు వాపోయాడు. కాసేపు వేచి ఉండి అధికారులను రేషన్ కార్డు విషయమై తలుపులు తీయమని ప్రశ్నించగా దరఖాస్తుదారునిపై అధికారులు దురుసుగా మాట్లాడుతూ కలెక్టర్ కి చెప్పుకోండి మాకేం భయం అంటూ దరఖాస్తుదారుని పై విరుచుకుపడడంతో ఏమిచేయాలో తోచక దరఖాస్తుదారుడు న్యాయం చేయాలని మీడియాను ఆశ్రయించారు. అనంతరం తనకు జరిగిన విషయం వివిధ గ్రామాల మాధ్యమాల గ్రూపు లలో(సోషల్ మీడియాలో)వైరల్ చేశాడు. రేషన్ కార్డుల సెక్షన్ చూస్తున్న జూనియర్ అసిస్టెంట్ కి డిప్యూటీ తాహసిల్దార్ అండదండలు మెండుగా ఉండటం తో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపించారు. ఇప్పటికైన తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సర్టిఫికెట్ ల జారీల అలస్యం పై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. కుల,ఆదాయ,కుటుంబ నిర్ధారణ ధృవీకరణ పత్రాలకు పైసా వసూల్‌కుల,ఆదాయ,కుటుంబ నిర్ధారణ ధృవీకరణ పత్రాలకు పైసా వసూల్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నెలలు గడుస్తున్న దరఖాస్తులు ముందుకు కదలడం లేదనిపైసా ఇస్తేనే పని చేస్తున్నారని లేదంటే దరఖాస్తులు పక్కకు పడాల్సిందే అని ఆరోపణలు ఉన్నాయి. గతంలో కూడా ఇదే కార్యాలయంలో గణాంకాల అధికారి కుటుంబ,జనన,మరణ ధృవీకరణ పత్రాల జారీ చేయడంలో ముడుపులు తీసుకుంటున్నారు అని ప్రజల నుండి పలు ఆరోపణలు రావడంతో ఆ శాఖ నిర్వహిస్తున్న అధికారిని ఆర్ డి వో కార్యాలయానికి బదిలీ చేశారు. అయినప్పటికీ తహసిల్దార్ కార్యాలయంలో అధికారుల తీరు మారడం లేదని ప్రజలు,దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు.

# గణేశుని ఆశీస్సులు ఉంటే అన్నింటా విజయం

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):

గణేశుని ఆశీస్సులు ఉంటే అన్ని పనులలో విజయం సిద్ధిస్తుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 39వ వార్డు సందుబావి బజార్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల పదవ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద నిర్వహించిన అన్నప్రసాదం వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ.అంజద్ అలి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్,పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్,మాజీ జడ్పీటీసి చింతమళ్ళ రమేష్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు,శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న,పందిరి మల్లేష్ గౌడ్,గాజుల రాంబాయమ్మ,యువజన కాంగ్రెస్ నాయకుడు కోల నాగరాజు ముదిరాజ్,కోల ల వెంకన్న,సత్యనారాయణ,ఈశ్వర్,బన్నీ,చంట °,హుస్సేన్,అఖిల్,శివ,కోల మంగా,అన్నేపర్తి రాణి,మ హేశ్వరి,ఉష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచినగొప్ప మహనీయులు వైయస్ రాజశేఖర్ రెడ్డి

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)

ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన గొప్ప మహనీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మంగళవారం ఆయన అభిమానులు అన్నారు,నాగార్జునసాగర్ నందికొండ పట్టణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత డా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప మహనీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,అని అన్నారు, ప్రజల కోసం రాజశేఖర్ రెడ్డి అనేక అభివృద్ధి సంక్షేమం అందించారు,ఆయన అందించిన పథకాలు,రైతులకు ఉచిత విద్యుత్,పంటల రుణమాఫీ,జలయజ్ఞం ద్వారా నీటిపారుదల అభివృద్ధి,ఫీజురీయంబర్స్మెంట్,వైద్యం,ఆరోగ్యశ్రీ 108 అంబులెన్స్ లు,మహిళా సంక్షేమ పథకాలు,పరిశ్రమల అభివృద్ధికి పునాది తో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమ్ము పుల్లారావు,ఎర్రబోయిన సురేష్,విజయ్, బద్రి,రమావత్ బాలాజీ నాయక్,పిల్లి పాక రమణ,శివ నాయక్,ఎర్రబోయిన రాజు, సపావత్ కార్తీక్,రాయపూడి విజయ్, సత్యాల వెంకటేష్,కారంపూడి శివ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండల మరియు జిల్లా స్థాయిలో నిర్వహించే ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ నిర్వహ ణకు గాను ప్రతి



మండలానికి 5000 రూపాయలు మరియు ప్రతి జిల్లాకు15000 రూపాయలుచొప్పున నిధులు మంజూరు చేసినందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ప్రభుత్వానికి,విద్యాశాఖ సెక్రటరీ మరియు పాఠశాల విద్యాసంచాలకులు డాక్టర్ ఈ నవీన్ నికోలస్ ఐఏఎస్ కి అవార్డి టీచర్స్ అసోసియేషన్ (%ాా%)నల్గొండ జిల్లా శాఖ పక్షాన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెంకట్రామ్ నాయక్,నన్నూరి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వహించడం ఎంతో అభినందనీయం.అన్నారు.

# కాళేశ్వరం కమీషన్ పేరుతో కక్ష సాధింపులు మానుకోవాలి

వలిగొండ సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి)



ప్రభుత్వం కాళేశ్వరం కమీషన్ పేరుతో పీసీ గోష్ ఇచ్చిన నివేదిక విచారణ సాకుతో సీబీఐకి అప్పగించి కక్ష సాధింపుచర్యలకు పాల్పడుతున్న విధానాన్ని మానుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కాళేశ్వరం కమిషన్ పీసీగోష్ నివేదికకు వ్యతిరేకంగా, కాళేశ్వరంకమీషన్ ఇచ్చిన నివేదికను విచారణ పేరుతో సీబీఐకి అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎపైళ్ల రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతుల వరప్రదాయినిగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరంప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా కాళేశ్వరం కమీషన్ నివేదికన్నారు. . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ రాష్ట్ర నాయకులు వంగాల వెంకన్న,మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, నాయకులు మొగుళ్ల శ్రీనివాస్, పనుపటి మమత నరేందర్ రెడ్డి, సుర్కంటి వెంకట్ రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, దేగల పాండరి, జానీ అఫ్రోజ్, ఎడ్ల నిరంజన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి: డివైఎఫ్ఐ డిమాండ్

**వలిగొండ సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల పరిధిలోని గోకారం గ్రామంలో సుమారు గత 10 సంవత్సరాల క్రితం మంజూరీ అయి నేటికి ప్రారంభానికి నోచుకోని అంగన్వాడీ కేంద్రానికి నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపు పల్లె పల్లెకు డివైఎఫ్ఐ కార్యక్రమంలో భాగంగా గోకారం గ్రామంలో సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామానికి గతంలో మంజూరీ చేసిన అంగన్వాడీ భవనానికి అప్పుడు కేటాయించిన బడ్జెట్ ఇప్పుడు ధరలు పెరగడంతో కాంట్రాక్టర్ అసంపూర్తిగానే పనులు ఆపివేశాడని అందువలన ఆ భవనం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారి బూత్ బంగ్లాగా తయారు అయిన పరిస్థితి ఉందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక పిల్లలు అద్దె మరియు ఇరుకైన ఇండ్లల్లో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. ఈ భవనం పూర్తి కావడానికి కేవలం 2 లక్షలు కేటాయిస్తే సరిపోతుందని వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో గోకారం నేలపట్ల దాంబర్ రోడ్డు మోకాల లోతు గుంతలతో పూర్తిగా పాడైపోయి చెరువును తలపిస్తు%శీ%దని అన్నారు. హైదరాబాద్ వెళ్లడానికి, పరిశ్రమల్లో



పనిచేసే కార్మికులు వెళ్లడానికి, రెవున్యూ డివిజన్ కేంద్రానికి వెళ్లడానికి ఇదే ప్రధానమైన రోడ్డు కావడం వలన వందలాది మంది ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదే విధంగా సుమారు గత 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ ఆర్ అండ్ బి రోడ్డు కు ఇప్పటికీ ఎలాంటి మరమత్తు చేపట్టలేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గారి సొంత మండలం కాబట్టి వర్షా కాలంలో పాడైపోయిన రోడ్లకు మరమ్మతులు వెంటనే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి, నాయకులు దేశపాక బాబు, మైసోళ్ల నరేందర్, అనగంటి గణేష్, బండమీది సుందరయ్య, శనిగారపు పరమేష్, నల్లగంటి సాయి, బైరు పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ నాజిమా సలావొద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా వై ఎస్ ఆర్ వర్ధంతి



**భువనగిరి, సెప్టెంబర్ 2**

(ప్రజాజ్యోతి)ప్రజల కోసమే బతికినవాడు, ప్రగతి కోసమే జీవించిన నాయకుడు చరిత్ర మర్చిపోలేని పేరు జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన పేరు, డాక్టర్ వైఎస్సార్, దివంగత మహానేత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన 27వ వార్డు మాజీ కౌన్సిలర్ నాజిమా సలావుద్దీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపాదయాత్ర తో పేదల కష్టాలను గుర్తించి ఇచ్చిన హామీలను అమలు చేస్తుముస్లిం మైనారిటీలకు 4% రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కూడా ఆయనకే దక్కిందిలి 108..104..ఆరోగ్యశ్రీ.ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్. ఉచిత కరెంట్.వృద్ధాప్య పింఛన్లు. వికలాంగులకు పింఛన్లు.రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇండ్లు.52,500 కళ్యాణ లక్ష్మి.షాదీ ముబారక్ చెక్కులు.గుండె ఆప్రేషన్లు సకాలంలో రైతు రుణ మాఫీ. అందించిన ఘనత వైయస్సార్ కే దక్కుతుందని అన్నారు. ఆయన పేద ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో పీసీసీ మెంబర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ సీనియర్ నాయకులు ఎండీ ఆబెద్ అలీ కూరగాయల శ్రీనివాస్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి)**

మండలంలోని కనుముక్కల గ్రామంలో మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట రమణారెడ్డి, చుక్క రవి, దా రెడ్డి ముత్యం రెడ్డి, ఎన్మే పజీల్, కోట శ్రీకాంత్ రెడ్డి, ఒంటెద్దు బాను, చుక్క సామల నవీన్ రెడ్డి, నరసింహ, మాలిక్, తదితరులు ఉన్నారు.

## సరిపడా యూరియా అందుబాటులో ఉంది....



రాజాపేట, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి) రాజపేట మండల రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, విపక్షాలు రైతుల విషయంలో రాజకీయం చేస్తున్నారని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమ్మిల మహేందర్ గౌడ్ విమర్శించారు. మంగళవారం రాజపేట లోని గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజాపేట మండల కేంద్రంలో మండలంలోని రైతులను యూరియా విషయంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అయోమయానికి గురి చేస్తున్నారని, కావలసినంత యూరియా రోజు విడిచి రోజువారీగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంటే కావాలని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. వ్యవసాయ అధికారి తగినంత తెప్పిస్తున్నారు. మండలానికి సాగునీరు రైతుల సమస్యల పైన వెంట వెంటనే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కారానికి ముందుంటున్నారన్నారు. ఇది చూసే ప్రతిపక్షాలు ఓర్వలేక గందరగోళం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు జిల్లా నియోజకవర్గ మండల గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు ఆకస్మిక తనిఖీ

### విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి



**మునుగోడు, సెప్టెంబర్, 02, (ప్రజా జ్యోతి)**

మునుగోడు నియోజకవర్గంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెల ప్రాథమిక పాఠశాల రావి గూడెం కస్తూర్బా గాంధీ విద్యాలయం పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు వర్షాకాలము కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత రిజిస్టర్ లను తనిఖీ చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి వారి యొక్క సామర్థ్యాలను పరీక్షించారు అదేవిధంగా ఉన్నత పాఠశాలలో ఆన్లైన్ తరగతులు ఐ ఎఫ్ పి ప్యానల్ ద్వారా విద్యార్థులు తొందరగా అర్థం చేసుకుంటారని తగిన సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, పలివెల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు, రావి గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లం మోహన్ కస్తూరిబా గాంధీ విద్యాలయం ఎస్ఓ పుష్పలత గారు ఉన్నారు.

## కోటమైసమ్మ దేవాలయం హుండీ లెక్కింపు

నిడమనూరు , సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి ) : నిడమనూరు మండలంలోని ఇండ్లకోటయ్యగూడెం పంచాయితీ పరిధిలోని శ్రీ కోటమైసమ్మ దేవాలయంలోని హుండీని తెరిచి బుధవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఈఓ సిరికొండ నవీన్ కుమార్ సమక్షంలో లెక్కించనున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా దేవాలయ ఈఓ సిరికొండ నవీన్ కుమార్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ01 ఏప్రిల్ 2025 నుంచి 02 సెప్టెంబర్ 25 వరకు 5నెలల2 రోజుల వరకు భక్తులు సమర్పించిన కానుకలు లెక్కింపు నిర్వహించనున్నట్లు దేవాలయ ఈఓ సిరికొండ నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చెవిటి ఆంజనేయులు, సిబ్బంది విరవేశ్వర్, కె. రాజు, రమణయ్య, యాదయ్య, కొటేశ్, సాయి, సేవాసంఘం సభ్యులు పాల్గొన్నారు

## మండల స్థాయి క్రీడల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడల్లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర గురుకుల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పలు క్రీడల్లో ప్రథమ స్థానాన్ని గెలుపొందారు. అండర్ -17 విభాగంలో ఖో-ఖో లో, వాలీబాల్ క్రీడల్లో మొదటి స్థానం, కబడ్డీలో రెండవ స్థానం గెలుపొందగా, అండర్ -14 విభాగం లో ఖో -ఖో లో మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం గురుకుల ప్రిన్సిపాల్ ఐ. క్రిష్ణ నాయక్ విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని పీఈటి, పీడీలను ప్రత్యేకంగా అభినందించారు. ముందు ముందు మరిన్ని క్రీడల్లో ప్రతిభ చూపి గురుకులానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# గిరిజనుల మధ్య చిచ్చు పెట్టడం తగదు......


తెలంగాణ గిరిజన శక్తి కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు : కొర్ర మణికంఠ నాయక్.....

మోతె సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి ):



గతంలో లంబాడీలను ఎస్టీ జాబితాలను తొలగించాలని సుప్రీంకోర్టు లో పిటిషన్ చేసిన మాజీ ఎంపీ సోయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని గిరిజన శక్తి కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కొర్ర మణికంఠ నాయక్ మంగళవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో లంబాడీలను 1976 పార్లమెంటు చట్టం ద్వారా గిరిజన జాబితాలో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేర్చారని, ఉమ్మడి రాష్ట్రం ఏర్పడిన తర్వాతే ఒకే భాష సంస్కృతి జీవన విధానం ఉన్న తెగలను ఒకే కేటగిరీలో చేర్చాలని 108/9076 పార్లమెంట్ చట్టం ద్వారా రాష్ట్రపతి గెజిటెడ్ ద్వారా లంబాడి, బంజారి, సుగాలీలను గిరిజనుల జాబితాలో చేర్చాలని గుర్తించారు. కొందరు వాస్తవాలు తెలియకుండా స్వార్థపూరిత ఆలోచన చేసి గిరిజన మధ్య చిచ్చు పెడుతున్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్ స్పందించి, వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు.

# తుది ఓటర్ల జాబితాలు..ఎంపీడీవో జి యుగంధర్ రెడ్డి



మునుగోడు, సెప్టెంబర్, 02, (ప్రజా జ్యోతి)

మునుగోడు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డు కురాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 02.09.2025 నా మునుగోడు మరియు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నందు తుది ఓటర్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్ వివరాలు ప్రచురించనైనది ఈ కార్యక్రమానికి ఎంపీడీవో, జియుగేందర్ రెడ్డి, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, మరియు మండల పరిషత్ కార్య సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## తుది ఓటర్ల జాబితా ప్రదర్శన

మునగాల 02 (ప్రజా జ్యోతి):-



మునగాల మండలం లోని 22 గ్రామపంచాయతీలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను ఆయా గ్రామాల కార్యదర్శులు గ్రామపంచాయతీలోని నోటీసు బోర్డు నందు వార్డుల వారీగా ప్రదర్శించడం జరిగిందని మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు. రెండు రోజుల క్రితం ఏర్పాటు చేసిన అఖిలపక్ష రాజకీయ నాయకుల సమావేశంలో నాయకులు చేసిన సలహాలు, సూచనలు పాటిస్తూ మార్పులు, చేర్పులు చేసి తుది జాబితాను సిద్ధం చేశామని అన్నారు. యొక్క జాబితాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహానంది అవార్డు అందుకున్న సేవా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్అధినేత భూషపాక శివకుమార్

భువనగిరి,సెప్టెంబర్ 2




(ప్రజాజ్యోతి)హైదరాబాద్ లోని ఫ్ఎపిసిసి ల రెడ్ హిల్స్ లక్డికాపుల్ హైదరాబాద్,వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో యాదాద్రి,భువనగిరి జిల్లా భువనగిరి కు చెందిన సేవా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుషపాక,శివకుమార్ చేస్తున్న సేవలను గుర్తించి,మహానంది అవార్డు ఇన్నోవేషన్ వంశి కృష్ణ మరియు,నందిని చేతుల మీదుగా,బుషపాక శివకుమార్ కు మహానంది అవార్డు అందుకోవ డంజరిగింది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బుషపాక శివకుమార్ మాట్లా డుతూ,మేము చేస్తున్న సేవా కార్యక్రమాల్ని గుర్తించిఈ అవార్డు ఇవ్వడం సంతోషం గ ఉందని,సంస్థ కి మనకి సహకరిస్తున్న దాతలకి మిత్రులకి శ్రేయోభిలాషులకి సేవా సభ్యులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా,ధన్యవాదములు తెలిపారు.అదే విధంగా మనం చేస్తున్న సేవా కార్యక్రమాలే మనల్ని ఈ స్థాయికి తీసుకొ చ్చాయని,దీనికి ముఖ్యంగా మన సంస్థకి ప్రత్యక్షంగా పరోక్షంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి అలానే సోషల్ మీడియా మిత్రులకు నన్ను కన్న తల్లిదండ్రులకి ఈ అవార్డుని అంకితం చేస్తున్నానని తెలిపారు.ఈ కార్య క్రమంలో సభ్యుడు జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి)



:ఏపీ డిప్యూటీ సీఎం ప్రముఖ సినీ హీరో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సూర్యాపేట జనసేన నియోజకవర్గం నాయకులు అజయ్ జనసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కొత్త బస్టాండ్ నుంచి శంకర్ విలాస్ పి ఎస్ ఆర్ సెంటర్ మీదుగా ఖమ్మం క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో అఖిలభారత చిరంజీవి యూత్ జిల్లా అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్,అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ నాయుడు,యూత్ నాయకులు ఏలుగూరి రాంబాబు గౌడ్,రుద్రపు నాగరాజు,రాహుల్ పిఎస్ పికె తో పాటు పలువురు అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ సినీ రంగంతో పాటు రాజకీయాల్లో తనదైన ప్రత్యేక గుర్తింపును చాటుకున్నారని అన్నారు.ప్రజా సేవకై రాజకీయాల్లోకి వచ్చి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగారని కొనియాడారు.పవన్ కళ్యాణ్,జనసేన పార్టీ ఆశయాలను సాధనకు కృషి చేయాలన్నారు.రాబోయే కాలంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అజయ్ జనసేన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రమేష్ యాదవ్, వంశీ, శివ, ఉదయ్, రామకృష్ణ, రామ్ భార్గవ్, ప్రదీప్, వెంకీ, నరేందర్,మణి,పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానాల్లోకెల్ల అన్నదానం గొప్పది

గరిడేపల్లి,సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని అనంతు సైదులు,అనిత దంపతులు నిర్వహించారు. అన్నిదానాల్లోకెల్ల అన్నదానం గొప్పదని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని విఘ్నేశ్వరుని



ఆశీస్సులతో మాకు ఈ అదృష్టం దక్కిందన్నారు.అన్నదానం అన్ని దానాలలోనూ శ్రేష్ఠమైనది ఆకలితో ఉన్నవారికి భోజనం అందించడం ద్వారా వారి ఆశీస్సులను పొందడమే కాకుండా,కర్మల నుంచి విముక్తి కల్పిస్తుందని అన్నారు. అన్నదానం చేయడం వల్ల పూర్వీకులు సంతోషించి,మోక్షాన్ని పొందుతారని,శరీర శక్తికి ఆహారం అవసరం కాబట్టి అన్నదానం అత్యంత మహోన్నతమైనదని పలువురు అభివర్ణిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఐ డిమాండ్

ఆలేరు, సెప్టెంబర్02(ప్రజా జ్యోతి) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి రక్షించి అర్హులైన నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించి ఉప తహశీల్దారు కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన 77 ఏళ్లు గడిచినా పేదల సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని,ఎన్నో సార్లు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వాలు హామీలు ఇచ్చినా, పేదలకు న్యాయం జరగడం లేదని ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదల ఆకాంక్షలను విస్మరిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.ఇళ్ల స్థలాలు కేటాయించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని వెంకటేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి కనీసం 250 గజాల స్థలాన్ని కేటాయించే వరకు సిపిఐ వెనక్కి తగ్గేదిలేదని అన్నారు.మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను కాపాడి పేదలకు ఇచ్చే బాధ్యత అధికారులదేనని ,భూములు ధనికులు చేతుల్లోకి వెళ్లేలా చూస్తే ఊరుకునేది లేదని గ్రామ స్థాయిలో ధర్నాలు, ఆందోళనలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక పేద కుటుంబాలు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థను మెరుగుపరిచా - ఉత్తమ్

ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పన

పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య

కేజీబీవీ పాఠశాల ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

విద్యార్థినుల ఘన స్వాగతం



**చింతలపాలెం సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి) :**

నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మెరుగుపరిచానని



సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించిన కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు కస్తూరిబా విద్యార్థినుల నుండి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కస్తూరిబా లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని కావ్య శ్రీ మాట్లాడుతూ స్కూల్ భవనం త్వరగా నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు పాఠశాలకు అనుబంధంగా ఆడుకోవడానికి ఆట స్థలం కేటాయించాలని కోరగా ఉత్తమ్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడరు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చింత్రియాల మెయిన్ రోడ్డు నుండి కేజీబీవీ పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మించాలని, అదేవిధంగా పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నికోలస్ తో మంత్రి ఫోన్ లో మాట్లాడి మంజూరు చేయించారు. కోదాడ ,హుజూర్నగర్ నియోజకవర్గాలలో 250 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, ఆరు కోట్ల రూపాయలతో ఐటిఐ కళాశాల, హుజూర్ నగర్ 40 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, హుజూర్నగర్ నియోజకవర్గంలో అగ్రికల్చర్ కళాశాల నిర్మాణానికి స్థల సేకరణ పనులు జరుగుతున్నాయని, 7. 50 కోట్లతో జూనియర్ కాలేజ్, 450 కోట్లతో డిగ్రీ కాలేజ్ నూతన భవనాలు నిర్మించడం జరుగుతున్నదని, కోదాడలో 50 కోట్ల రూపాయలతో జవహర్ నవోదయ పాఠశాల ను మంజూరు చేశామని మంత్రి తెలిపారు. గతంలో తాను ఎం ఎల్ ఏ గా ఉన్న సమయంలో చింతలపాలెం మండలానికి రావడానికి సరైన రోడ్డు వసతి ఉండేది కాదని, అలాంటిది ఈ 30 సంవత్సరాల లో చింతలపాలెం మండలం సర్వతోముఖాభివృద్ధితో ముందుకెళుతున్నదని మంత్రి అన్నారు. చింతలపాలెం మండలంలో నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్, ముక్త్యాల బ్రాంచ్ లిఫ్ట్ ఇరిగేషన్, రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించి తద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోఆర్డినేటర్ పూలమ్మ, ప్రత్యేక అధికారి ప్రసన్న కుమారి, టీజీ డబ్ల్యు ఐ డి సి డి ఈ రమేష్, తహశీల్దార్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సందిరెడ్డి ఇంద్రారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వేములూరి రంగాచారి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన టి పీసీసీ కార్యదర్శి పల్లె శ్రీనివాస్



**ఆలేరు, సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం మంతపురి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా టి పీసీసీ కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ వైఎస్ ఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించి గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నోముల చంద్, వెంకటేష్, సోములు, సిద్దులు, రాజులు, శ్రీను, సతీష్, నరసయ్య, షరీఫ్, మల్లయ్య తదితరులు ఉన్నారు

## నాంపల్లి నూతన ఎస్సైగా లింగారెడ్డి బాధ్యతల స్వీకరణ



నాంపల్లి, సెప్టెంబర్, 02 (ప్రజా జ్యోతి):నాంపల్లి మండల నూతన ఎస్సైగా కే. లింగారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడ రూరల్ వీఆర్ గా పనిచేస్తూ నాంపల్లికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న మొగుళ్ల శోభన్ బాబు నల్గొండ వీఆర్ కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై లింగారెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి ..కె శివరాం రెడ్డి నల్గొండ

**నల్గొండ సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణంలోని పాత బస్తీలో ఒకటో నెంబర్ విగ్రహం దగ్గర స్థానిక ఆర్డిఓ అశోక్ రెడ్డి, నల్గొండ డిఎస్పి కే శివరాంరెడ్డి గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో శుక్రవారం జరగబోయే నిమజ్జన శోభాయాత్ర సంబంధించి ఏర్పాట్లను మున్సిపల్, రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే అన్ని ఏర్పాట్లను సమీక్షించి నిమజ్జనం రోజు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. త్వరగా నిమజ్జన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డిఎస్పి శివరాం రెడ్డి మాట్లాడుతూ, నల్గొండ పట్టణం మరియు చుట్టు పక్కల నుండి దాదాపు 1000 విగ్రహాల వరకు శోభాయాత్రలో పాల్గొంటాయని, అధిక సంఖ్యలో భక్తులు ఒకటో నెంబర్ విగ్రహం నుండి బతుకమ్మ కుంట వరకు ఊరేగింపులో పాల్గొంటారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అలాగే నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాన్ని జాగ్రత్తగా చేసుకోవాలని, ఊరేగింపు సమయంలో తాగుబోతులను మరియు న్యూసెన్స్ చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు కూడా తావివ్వకుండా పోలీసువారి సూచనలు పాటించాలని కోరడం జరిగింది.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు చేస్తుంది

**చండూరు సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి)**



కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి సరిపడ యూరియాను అందించలేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం చండూరు మున్సిపల్ కేంద్రంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు నిరసనగా బైక్ ర్యాలీ నిర్వహించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో పదివేల ఎకరాలకు సాగునీరు అందించి, రైతన్న ముఖంలో సంతోషాన్ని నింపిన కేసీఆర్ పై కాళేశ్వరం కమిషన్ విచారణ పేరిట తప్పుడు నోటీసులు పంపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు త్వరలోనే తగిన గుణపాఠం తెలంగాణ ప్రజలుచెప్తారని ఆయన అన్నారు. 60 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు వ్యవసాయానికి, త్రాగునీటికి సాగునీరు లేక తెలంగాణ ప్రజలు వలసలకు వెళ్లారని, ఇప్పటికి తెలంగాణ ప్రజలు మర్చిపోలేక ఉన్నారని, రైతుల సమస్యకు పూర్తి పరిష్కారమని ఆలోచన చేసి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం జరిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎన్నో లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయని ఈ ఘనత కేసీఆర్ కి దక్కిందన్నారు.తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నది జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర పన్నుతున్నారని ఆయన మండిపడ్డారు. బిజెపి-కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఇది కేసిఆర్ పై చేస్తున్న కుట్ర మాత్రమే కాదని.తెలంగాణ నది జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి కాళేశ్వరాన్ని ఎండబెట్టి ప్రయత్నంలో భాగంగా జరుగుతున్న కుట్ర అని ఆయన అన్నారు. యొక్క కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం,చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, తెలుకుంట్ల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనలో నిరాశచెందిన దివ్యాంగుడు

చింతపాలెం సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి) : ఈ చిత్రంలో కనిపిస్తున్న యువకుడి పేరు తన్నీరు సెలవరాజ్ ఆడుతూ పాడుతూ ఉన్న సమయం డిగ్రీ ఫైనల్ ఇయర్, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పాస్ అయ్యాడు, కబడ్డీలో జిల్లా స్థాయి క్రీడాకారుడు ఇలా సాఫీగా సాగిపోతున్న జీవితంలో ఆరు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన ఒక సంఘటనలో వెన్నెముకకు సంబంధించిన నరం కు దెబ్బ తగలడంతో కాళ్లు చేతులు చచ్చుబడిపోయాయి. జీవితం మీద తన ఆశలు ఆవిరి అయ్యాయి. ఎగ్జామ్స్ రాయాలంటే సదరన్ సర్టిఫికెట్ కావాలి. అప్పటినుండి కష్టాలు ప్రారంభమయ్యాయి. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రారంభోత్సవానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సూర్యాపేట జిల్లాకలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ వస్తున్నారని సమాచారం తో అక్కడికి వచ్చి తన బాధ మొరపెట్టుకోవాలనుకున్నాడు కానీ ఎవరు పట్టించుకోకపోవడంతో నిరాశతో వెనుతిరిగాడు. ఇది చూసిన స్థానికులు ఆ యువకుడికి న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

